మినీ జెట్టి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో 8 మత్స్యకార గ్రామాలకు చెందిన 5150 కుటుంబాలకు 750 లైసెన్సు మత్స్య కారులు ఉన్నారని అటువంటి కుటుంబాలకు న్యాయం చేయాలని, మత్స్యకారులకు అవస రమైన మినీ జెట్టి ఏర్పాటు చేయాలని రాష్ట్ర మత్స్యకార కమిషనర్ డోల శంకర్ మత్స్యకార గ్రామల నాయకులు కలసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు మాట్లాడుతూ సముద్రంలో వేట చేసుకొని జీవనోపాధి విధంగా మినీ జెట్టి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిక్కి రాంబాబు, గరికిన సింహాద్రి, కొవిరి వెంకటేష్, పిక్కి సత్తియ్య, పిక్కి గంగరాజు, పిక్కి దేవుడు, వాసుపల్లి నూకరాజు, వాసుపల్లి శివ తదితరులు ఉన్నారు.

60 వేల మొక్కలు నాటడం ఒక బూటకం

- మొక్కను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

- స్పీకర్ చింతకాయల అయ్యపాత్రుడు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : 60 వేల మొక్కలు నాటడం ఒక బూటకమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వనమ హొత్సవం కార్యక్రమం సందర్భంగా శుక్రవారం స్థానిక డాక్టర్ ఎన్టీ రామారావు మార్కెట్ యార్డ్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్పీకర్ చింతకాయల అయ్యపాత్రుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇటీవల కాలంలో 60 లక్షల మొక్కలు నాటినట్టు అధికారులు చెబుతున్నారని, క్షేత్రస్థాయిలో చూస్తే దీనికి భిన్నమైన పరిస్థితులుంటున్నాయన్నారు. గతంలో తాను అటవీ మంత్రిగా ఉన్న సమయంలో రెడ్ క్రాస్, గ్రీన్ క్రాప్, ఎన్సీసీ వంటి విద్యార్థి విభాగాలతో ప్రత్యేకంగా ఒకే రోజు లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకునేవార మన్నారు. ప్రస్తుతం వాటన్నింటినీ పటిష్టం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలో నాలుగు లక్షల మంది డ్వాక్రా మహిళలను మొక్కల పెంపకంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు వద్దని సూచించిన కొన్ని జాతుల మొక్కలను నాటవద్దన్నారు. అన్ని కళాశాలల్లో మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు వెడల్పు చేసినప్పుడు చెట్లు నరికితే వాటిని తిరిగి పెంచేందుకు ప్రత్యేకంగా రోడ్డు పని బడ్జెట్ లోనే నిధుల కేటాయింపు జరిగేలా అనకాపల్లి జిల్లా నుంచే శ్రీకారం చుట్టాలని కోరారు. వన మహొత్సవంలో భాగంగా మెడిసిన్ ప్లాంట్ తోపాటు వెదురు వనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడాదికి పది శాతం మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటే, ఐదేళ్లలో ఆంధ్ర రాష్ట్రం పచ్చగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి వారి ఇంటి పరిసర ప్రాంతాలలో మూడు మొక్కలను నాటి వాటి సంరక్షణ వారే తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యపాత్రుడు అన్నారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ. ఇప్పటివరకు జిల్లాల 60 లక్షల మొక్కలు నాటామని భవిష్యత్తులో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అన్ని స్కూల్స్ లో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, యల మంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చెట్లు పెంచడం వల్ల కలిగే ఉపయోగాలు, ప్రయోజనాలు గురించి వివరించారు. ముందుగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, డి ఎఫ్ ఓ జగన్నాథ్ సింగ్ లతో కలసి మొక్కలను నాటారు. చివరగా విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - పరవాడ : పరిసరాల పరి శుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, గాజువాక జోనల్ కమీషనర్ సన్యాసినాయుడు, డాక్టర్ కిరణ్ అన్నారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 79 వార్డు పరిధి అగనంపూడి కెఎస్ఎన్‌రెడ్డి నగర్‌లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషజ్వరాల భారిన పడకముందే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంట్లో వాడే తిరగల్లు, ఫ్రిజ్‌లు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఇంట్లో పనికిరాని టైర్లు, ఇతర వస్తువులు ఉంచరాదని సూచించారు. ప్రతి శు క్రవారం డ్రైడే పాటిస్తూ మొక్కల కుండీలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాడైన కూలర్లు, త్రాగి పడేసిన కొబ్బరి బొండాలు, నీటి తొట్టెల్లో నీరు నిలిచి ఉండే ప్రమాదం ఉందన్నారు. దీని వలన దోమలు వృద్ధి చెంది ప్రమాదకర వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మహిళలు దీనిపై పూర్తి అవగాహన చేసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది కూడా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎప్పటి కప్పుడు గ్రామాల్లోని పరిశుభ్రతపై అప్రమత్తంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. నాయకులు, సానిటరీ సిబ్బంది, ఆశ వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు చదువు ఎంతో ముఖ్యం

విశాలాంధ్ర - కే.కోటపాడు : ప్రస్తుత సమాజంలో బాలురు కంటే బాలికలు ముందంజలో ఉండాలని అందుకు చదువు ఒక్కటే ముఖ్యమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ ఎన్ సన్యాసిరావు అన్నారు. మండల కేంద్రం కే కోటపాడు లో ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థి నులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో తమ ట్రస్ట్ తరఫున పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సబ్ రిజిస్టర్ బంగారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశంలో విద్య ను ఎంతో ప్రోత్సహించారని అన్నారు. స్త్రీ వివక్షతను నిర్మూలించుటకు ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని అటువంటి మహా నీయుల పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందించ దగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఎన్ బెనర్జీ హెచ్‌డబ్ల్యుఓ ఎం.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా బ్లడ్ బ్యాంక్

విశాలాంధ్ర - మునగపాక : సెప్టెంబర్ 2 పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ నిర్వహిస్తున్నట్లు జనసైనికులు తెలిపారు. మునగ పాక జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 2 సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రతి గ్రామంలో స్వచ్ఛభారత్, మొక్కలు నాటు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మునగపాక మండల జనసేన పార్టీ కార్యాలయంలో బ్లడ్ బ్యాంకు ఉదయం 11 గంటల నుండి నిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలో ప్రతి గ్రామం నుండి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, ప్రధాన కార్యదర్శి కే చంద్రమోహన్, ఉపాధ్యక్షులు పాలపిన్ రాము, మొల్లేటి ఆనంద్, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, జనసేన పార్టీ నాయకులు, ఏవి సత్యనారాయణ, ఎల్లపు భాస్కరరావు, పాలపీని శ్రీనివాసరావు, బొడ్డేడ అప్పలనాయుడు, అల్లవరపు రమణబాబు, ఆడారి శ్రీకాంత్, సూరిశెట్టి అప్పలనాయుడు, ఇల్లపు శ్రీనివాసరావు, పల్లి నర్సింగరావు జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

వర్చువల్ విధానంలో పూడిమడక ఫిషింగ్ హార్బర్ ప్రధాని మోడీ శంకుస్థాపన

జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మహారాష్ట్రలోని పల్గర్ జిల్లా నుండి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూ. 1200 కోట్ల విలువ గలిగిన వివిధ ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక లో రూ.387 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఫిషింగ్ హార్బర్ కు శంకుస్థాపన చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనకాపల్లి జిల్లాలో పూడిమడక ఫిషింగ్ హార్బర్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఒక మంచి ప్రాజెక్టు మన జిల్లాకు మంజూరు అయిందని, రాబోయే 1, 1/2 సంవత్సరంలో వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. దీనివల్ల చాలామందికి జీవనోపాధి కలుగుతుందని, కోల్డ్ స్టోరేజ్ లు కూడా వస్తాయని తెలిపారు. ఈ జిల్లాకి ప్రాజెక్ట్ రావడం వ్యక్తిగతంగా ఎంతో సంతోషదాయకం అన్నారు.ఈ వర్చువల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, మత్స్య శాఖ కమిషనర్ టి. డోలా శంకర్, వివిధ మత్స్యకార సంఘాల సభ్యులు, ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొననున్నారు.

వంతెనలు వద్ద ఇసుక తొలగించడంతో పొంచి ఉన్న ప్రమాదం

స్పందించని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ కొయ్యూరు సరిహద్దు లో చోద్యం బొడ్డేరు వాగుపై ఉన్న వంతెన దిగువభాగంలో నాటుబళ్ళతో ఇసుకను తొలగించడంతో వంతెనలకు ప్రమాదం పొంచి ఉందని చోద్యం గ్రామస్తులు మర్రి చెన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో సుమారుగా 18 నాటుబళ్ళతో ఇసుకను నిత్యం వాగులోంచి తీసి టాక్టర్ల యజమానులకు అమ్మకాలు చేయడంతో వ్యాపారాలు చేసుకుంటున్నారని వారన్నారు .అన్ని రాజకీయ పార్టీలు చేసిన పోరాటాలు ఫలితంగా మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు హాయంలో నిర్మించిన వంతెన వద్ద ప్రస్తుతం ఇసుక తొలగించడంతో వంతెనకు ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఇసుక తరలింపు పై తెలియజేసిన రెవెన్యూ పోలీసు అధికారులు స్పందించడం లేదని వారన్నారు ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి వంతెన వద్ద ఇసుకను తొలగించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు అన్నారు.

ఘనంగా వార్షికోత్సవ, జయంతి వేడుకలు

విశాలాంధ్ర - మునగపాక : పెతకంశెట్టి జోగినాయుడు మాస్టారు గ్రంధాలయం లో 13 వ వార్షికోత్సవ వేడుకలు పెతకంశెట్టి బాబురావు 85వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమంలో ముఖ్య అతిధులు డాక్టర్ పెతకంశెట్టి సతీష్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత కన్నతల్లి లాంటి ఊరిమీద అభిమానంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, గ్రామభివృద్ధికి నా సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ విద్యార్థులు సిద్దినాది చాందిని, పిల్ల సరయు లకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌరవాధ్యక్షులు పెతకంశెట్టి రామజోగినాయుడు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో కాండ్రేగుల నూకరాజు, గౌరవ అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ , కోయిలడ దశావతారం ,మళ్ల వరహా నరసింగరావు, మల్ల రాజేష్ , మొల్లేటి కోటేశ్వరరావు దంపతులు,సిటీ మెడికల్స్ రామారావు ,కాండ్రేగుల నూకప్పారావు, పెతకంశెట్టి లీల భాస్కర్,మల్ల శేషు, మల్ల కన్నుమనాయుడు, కొయిలాడ రాంబాబు, విల్లూరి ఆదిబాబు, కొణతల రాము,కమిటీ అధ్యక్షులు మల్ల జోగినాయుడు,కమిటీ సభ్యులు మొల్లేటి రవి, మల్ల జోగినాయుడు,యల్లపు గణేష్, బత్తిన నాయుడు, కాండ్రేగుల హెమేష్, భీశెట్టి సతీష్, గుబ్బల సత్యనారాయణ యువకులు, గ్రామస్తులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐగా భాధ్యతలు స్వీకరించిన ఎస్.ధనుంజయరావు

విశాలాంధ్ర - యలమంచిలి : యలమంచిలి సర్కిల్ సిఐగా ఎస్ ధనుంజయ రావు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి రూరల్ సిఐగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా యలమంచిలి సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని, దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సిఐ అన్నారు.

శ్రావణ శోభను సంతరించుకున్న అమ్మ వారు

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరం పాత బస్టాండ్ ఆవరణలో కొలువుదీరిన శ్రీ కనక దుర్గమ్మ శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక శోభను సంతరించుకున్నారు. స్థానిక మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నడిపిస్తున్న దుర్గమ్మ దేవస్థానంలో శుక్రవారం మహిళలచే శ్రీ సూక్త పూర్వకముగా ప్రత్యేక పంచామృత, కుంకుమ అభిషేకాలు నిర్వహించారు. పాకల వారి వీధిలో వేంచేసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో లక్ష పసుపు కొమ్ములతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వాసవి క్లబ్, మహిళా క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అమ్మవారికి పసుపు, కుంకుమ అభిషేకాలు నిర్వహించారు.

డిమాండ్ల సాధనకు నర్సీపట్నంలో ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఎన్ఎంయు అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల సాధన కోసం నర్సీపట్నం ఆర్టీసీ డిపో గేటు వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఉదయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి అధికారుల తీరు పట్ల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎంయు నర్సీపట్నం డిపో కార్యదర్శి జి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వంలో విలీనమైన ఆర్టీసీ ఉద్యోగులకు జీవో నెంబర్ 114 లోని అన్ని అలవెన్సులు జీతంలో కలపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించాలని, అర్హత కలిగిన అన్ని ఇంక్రిమెంట్లను, ఏరియర్లను చెల్లించాలని తదితర 11 డిమాండ్లతో భోజన విరామ సమయంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎన్ రాజు, బోలెం రమణ, పి కే రావు, చిన్ని, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - నక్కపల్లి : గురువారం నుండి కురుస్తున్న వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ అంబేద్కర్ సూచించారు. గ్రామంలో అధికారులు అందుబాటు ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకలతో మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడడంతో గ్రామాల్లో జ్వరాలు అధికంగా ఉన్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - పరవాడ : ఎసెన్షియా, సినర్జిన్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు. కార్మికుల ప్రాణాలకు రక్షణ, భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పరవాడ ఫార్మాసిటీలో ఆయన శుక్రవారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ 17 మంది ప్రాణాలను బలిగొన్న ఎసెన్షియా యాజమాన్యాన్ని అరెస్టు చేయకపోవడం అన్యాయం అన్నారు. అలాగే ముగ్గురు కార్మికులు మృతికి కారణమైన సినర్జిన్ పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వల్లే ప్రమాదం జరిందని ఆరోపించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఆ వరుస ప్రమాదాలపై అధికారులు తనిఖీలు లేకపోవడంతో పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఫార్మా పరిశ్రమల్లోకి విధులకు రావాంటేనే కార్మికులు క్షణక్షణం భయాందోళన చెందాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిం దన్నారు. వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్న ఎస్ఈజెడ్, ఫార్మాసిటీ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లేకపోవడమే కార్మికుల ప్రాణాలు పోవడానికి మరో కారణమన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కనీసం ప్రాథమిక చికిత్స సదుపాయం కూడా లేకపోవడం వల్ల విశాఖ ప్రాంతానికి తరలించాల్సిన దుస్థితి ఏర్పడుతోందని, ఈ లోగానే కార్మికులు ప్రాణాలు తీరా గాలిలో కలిసి పోతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ఈ ప్రాంతంలో బర్నర్ వార్డుతో కూడిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. తక్షణమే కార్మిక శాఖాధికారులు, పరిశ్రమల తనిఖీ అధికారులు భద్రత ప్రమాణాల మెరుగుకు చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.అప్పలరాజు, జి.చిట్టిబాబు, జి.ముసలి నాయుడు, రమణ, సత్తిబాబు, చిలుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం ప్రతి పౌరుడి బాధ్యత

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : దేశీయ మొక్కల పచ్చదనంతో రాష్ట్రం కళకళలాడాలనే లక్ష్యంతో వన మహోత్సవం నిర్వహించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకువన మహోత్సవం ఇది సామాజిక బాధ్యత అని బుచ్చయ్యపేట మండలంలో ఐతంపూడి మరియు పెద్ద మదిన గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షులు దేవర అప్పారావు మాట్లాడుతూ అన్య జాతుల మొక్కలను పెంచడం మానేద్దాం అని, దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు అని అన్నారు పచ్చదనంతో రాష్ట్రమంతా కళ కళలాడాలని, అదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 29 శాతం మాత్రమే పచ్చదనం ఉంది. విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ద్వారా, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో 50 శాతానికి పచ్చదనం పెరగాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకోవడంతో మొక్కల పెంపకం అనేది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యేది కాదని ప్రతి ఒక్కరూ తమకు అనువైన ప్రదేశాల్లో మొక్కలను నాటి, వాటి పెరుగుదలకు తగిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సువర్ణ రాజు మాట్లాడుతూ కార్తీకమాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవం వేళ దేశీయ జాతుల మొక్కలను, అందరికీ మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాలని. కానుగ, వేప, రావి, చింత, ఉసిరి, శ్రీగంధం, మర్రి, అశోక, రేలా, దిరిసెం మారేడు, నేరేడు, దేవకాంచన, తెల్లమద్ది, మామిడి, కదంబం, జమ్మి, సీత అశోక, వెలగ, సీతాఫల వంటి ఎన్నో మనకు ఉపయోగపడే మన జాతులు మొక్కలను నాటితే బాగుంటుందని అన్నారు. మాజీ జెడ్పిటిసి వియ్యపు అప్పారావు మాట్లాడుతూ పదిమందికి నీడనిస్తూ, వాటి ఉత్పత్తులను పంచే మొక్కలను నాటుకుందామని. 29శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం చేర్చేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుం దని అందరం సమష్టిగా వన మహోత్సవంలో పాల్గొని రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపుదామని కోరారు కార్యక్రమంలో ఐతంపూడి సర్పంచ్ పెద్దాడ నాయుడు పెదమదిన సర్పంచ్ కె.వి.ఆర్ తోపాటు టిఏ స్వామి ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు పలు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కే కోటపాడు : గ్రామాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో విధిగా మొక్కలు నాటాలని స్థానిక ఎంపీడీవో ఎస్ అప్పలరాజు అన్నారు. శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోనూ , గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు పర్యావరణం పై మరింత బాధ్యత పెంచేందుకు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని అలాగే చిన్న సన్నకారు రైతులకు మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామానికి సంబంధించి చెరువు గజట్ల పైన బంజర భూముల్లోనూ స్మశాన వాటికల్లోనూ మొక్కల పెంచడానికి గ్రామపంచాయతీలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధి హామీ వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రావికమతం : పర్యావరణ పరిరక్షణకు కాళీ స్థలాల్లో మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని తాసిల్దార్ మహేశ్వర రావు పిలుపునిచ్చారు. వన మహొత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్లో చోడవరం ఫారెస్ట్ రేంజర్ పివి రవి వర్మ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతలోపిస్తే మానవ మనుగడ లేదన్నారు. ఈ కారణంగా పాఠశాలలు, పొలం గట్లు చెరువుగట్లు, రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ భూసాల అప్పారావు, గొప్ప ఎంపీటీసీ గెంజి సూర్య నారాయణ, సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, జనసేన పార్టీకి చెందిన గెంజి శ్రీనివాసు, తలాటం సూరిబాబు, ప్రధానో పాధ్యాయులు మల్లికార్జునరావు చోడవరం డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ రాజగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : స్థానిక కె.జి.బి.వి పాఠశాలలో వనమహొత్సవం కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, అధికారులు ఘనంగా నిర్వ హించారు. స్థానిక గ్రామ సర్పంచ్ నేతల జయరత్న కుమారి, ఎంపీపీ. ఏనుగుపిల్లి రత్నం, వైస్ సర్పంచ్ వీసం రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొప్పిశెట్టి వెంకటేష్ ల చేతుల మీదుగా నీడనిచ్చే కానుగ, వేప, బాదం తది తర మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లా డుతూ చెట్లను నాటకం వలన బహుళ ప్రయో జనాలు, ఉంటాయని, పర్యావరణ హితాన్ని అందరూ కాంక్షించాలని అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల వలన వాతా వరణం రోజు, రోజుకూ కలుషితం, అవు తుందని, చెట్లు కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి ఆక్సిజన్ ను ఉత్పత్తి చేయడంవలన హానికరమైన వాయువులను నియంత్రించవచ్చని , మనం చెట్లు నాటడానికి ఇది ఒక ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మండల విద్యా శాఖాధికారి కె.నరేష్, డి.ఎల్ పురం మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు, టి.డి.పి. టౌన్ ప్రెసిడెంట్ లోవరాజు, కె.జి.బి.వి. స్పెషల్ ఆఫీసర్ సలీమా తదితరులు హాజరయ్యారు.

అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ జాగీలాలు ద్వారా తనిఖీలు

ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా ను అరికట్టేందుకు పోలీస్ జాగీలాలు ద్వారా అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం , పరవాడ తదితర ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ప్రైవేట్ పార్సిల్ సర్వీస్‌లు వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాలను వాసనను గ్రహించి పసికట్టే పోలీస్ జాగీలాలు ద్వారా పటిష్ట తనిఖీలు చేపట్టినట్లు ఎస్పి ఎం.దీపిక తెలిపారు. అంతే కాకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు చెక్ పోస్ట్‌ల వద్ద ఇతర రవాణా మార్గాల గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. యువత అక్రమ సంపాదనకు ఆశపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయిని సేవించేవారు మానసికంగా శారీరకంగా దుష్పరిణామాలకు గురవుతున్నారని, దాని కారణంగా సమాజంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు తలవంపులు తెస్తుందని, మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే వారికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వారి కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయిన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా కష్టపడి చదువుకోవడం క్రీడలలో కెరీర్ నిర్మించుకుని ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఎస్సై అలీ షరీఫ్, చోడవరం ఎస్సై శేఖరం, నర్సీపట్నం టౌన్ ఎస్సై సుధాకర్, పరవాడ పోలీసులు పోలీస్ జాగీలాలు టీంలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు



విశాలాంధ్ర - రావికమతం : విశాఖపట్నం నుంచి బదిలీపై ఇటీవలే కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ జి.కోటేశ్వర రావు గారిని కొత్త కోటలో శు క్రవారం సర్కిల్ కార్యాలయంలో డిసిసిబి పూర్వ డిసిసిబి డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ్ గ్రామ సర్పంచ్లు కోణ లోవరాజు గ్రామ ఉపసర్పంచ్లు పందల దే మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి శీలంశంకర్రావుకే దర్భెట్టిగున్నాజి. ఎంపీటీసీలు కుంచా శంకర్రావు, పూడి దేవ, పైల దాసు, స్థానిక గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సీతాగిరి, తాటికొండ చిన్నమనాయుడు, పూడి నాగరాజు, తురాల శ్రీనివాన్, భీమరాతి వెంకట్ తదితరులు అందరూ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు చేతికి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.